**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు డి.23-01-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/237 - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt. No.315 Housing (U&IA) Dept., Dt.20-12-2006 లద్వారా కృష్ణా నది మరియు బుడమేరు వరద భాదితుల పునరావాసము నిమిత్తము JNNURM-BSUP క్రింద 15,000 గృహములను నిర్మించుటకు మరియు మౌళిక సదుపాయముల కల్పనలతో కలిపి మొత్తం అంచనాలు రూ.258.73 కోట్లకు ప్రాజెక్టు మంజూరు చేయుట జరిగినది. ఈ ప్రాజెక్టు నందు గృహము ఒక్కింటికి రూ.1,32,000/-లుగా నిర్ధారించబడినది.

<u>గృహ మరియు మౌళిక సదుపాయముల కల్పన అంచనాల నిష్పత్తి</u>

| Particulars | No.of Dwelling units | Componet | Total Project cost in Cr. | Financial pattern Rs.in Cr. | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | GoI share | AP. State Share | ULB Share | Benif. Share | Total |
| Original Project Cost G.O. No.315 | 15000 | Houses | 198.00 | 99.00 | 39.60 | 0.00 | 59.40 | 198.00 |
| | | Infra | 60.74 | 30.37 | 12.15 | 18.22 | 0.00 | 60.74 |
| | | **Total** | **258.74** | **129.37** | **51.75** | **18.22** | **59.40** | **258.74** |

<u>యూనిట్ నిష్పత్తి</u>

| Sl. No | Particulars | Original Unit Cost |
|---|---|---|
| **For 15000 Houses** | | |
| 1. | GoI | 66000.00 |
| 2. | GoAP | 26400.00 |
| 3. | ULB | 0.00 |
| 4. | Benef/ Loan | 39600.00 |
| | **Total** | **132000.00** |

సదరు ఉత్తర్వులననుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణశాఖవారు ఈ ప్రాజెక్టును చేపట్టుట జరిగినది. ఈ దశలో సదరు గృహనిర్మాణ మరియు మౌళిక సదుపాయముల కల్పన భాధ్యతలను JNNURM మిషన్ నగరములకు హౌసింగు ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ నుండి ప్రభుత్వ ఉత్తర్వులు నెం.G.O.Rt.No.903 MA & UD (UBS) Dept., Dt.17-07-2007 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు మొత్తం ప్రాజెక్టును బదిలీ చేయుట జరిగినది. ఈ బదిలీ జరుగు సమయమునకు 1056 గృహ నిర్మాణములను APSHCL వారు చేపట్టి యున్నందున మిగిలిన 14,044 గృహ నిర్మాణపు భాద్యత పై ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు బదలాయించుట జరిగినది.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ JNNURM-BSUP క్రింద మంజూరు కాబడిన హౌసింగు ప్రాజెక్టు పనులను 2007-08 సంవత్సరపు SSR ద్వారా అంచనాలు తయారు చేసి, పనులను నగరపాలక సంస్థ యొక్క లభ్యమైన ఖాళీ స్థలములలో చేపట్టుట జరిగినది. వాటి వివరములు క్రింద పొరదుపరచడమైనది.

| <u>ప్యాకేజి పేరు</u> | | <u>మొత్తం గృహములు</u> |
|---|---|---|
| C1 - వాంబేకాలనీ | - | 672 |
| C2 - వాంబేకాలనీ | - | 672 |
| H3 - వాంబేకాలనీ | - | 384 |
| మాచవరం, A block | - | 448 |
| పాయకాపురం | - | 352 |
| కుందావారికండ్రిక | - | 160 |
| N.R.R. పేట - 1 | - | 1920 |
| గంగిరెద్దుల దిబ్బ | - | 320 |
| APSHCL- H1,H2 | - | 1056 |
| మొత్తం | - | **5984** |

తదుపరి నగర పరిధిలో ప్రభుత్వ మరియు నగరపాలక సంస్థకు చెందిన ఏ విధమైన ఖాళీ స్థలములు లభ్యము కానందున, స్థలసేకరణ కొరకు జిల్లా పరిపాలన యంత్రాంగముద్వారా విజయవాడ రూరల్ ప్రాంతమమైన జక్కంపూడి మరియు గొల్లపూడి రెవెన్యూ గ్రామములలో(PPP పద్దతి) స్థల సేకరణ మొత్తం 226.56 ఎకరాల భూమిని రైతుల వద్ద నుండి సేకరించుట జరిగినది. అందులో 60 శాతం వాటా 130 ఎకరములు రైతులకు మరియు 40 శాతం వాటాగా వచ్చిన 96.56 ఎకరములను నగరపాలక సంస్థకు హౌసింగు స్కీము నిమిత్తము బదలాయించు జరిగినది.

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ జక్కంపూడి, గొల్లపూడి నందు గృహనిర్మాణ ప్రక్రియ ప్రారబించుటకు అంచనాలను 2008-09 మరియు 2009-2010 సంవత్సరపు SSRలతో తయారు చేసి ప్యాకేజీలు వారీగా మొత్తం 7776 గృహముల నిర్మాణము మరియు మౌళిక సదుపాయముల కల్పనకు ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వార టెండర్లు స్వీకరించి పనులను చేపట్టుట జరిగినది.

ఈ ప్రాజెక్టు అంచనాలు మొదట 2006-07 సంవత్సరపు SSR రేట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేయుట జరిగినది. తదుపరి స్థలము ఒకేచోట లభ్యము కాక వివిధ ప్రాంతములలో నిర్మాణములు చేపట్టినందున పనులు ప్రారంబించునాటికి ఉన్న SSR రేట్లతో అంచనాలు తయారు చేయుటవలన, అంచనాలలో పొందుపరచిన Statutory provisions (VAT, L.Cess etc.,), టెండరు పర్సంటేజ్ మరియు ప్రాంతమును బట్టి బేస్‌మెంటు లెవల్స్ ఎత్తు పెంచుట వలన నిర్మాణ వ్యయము పెరిగినందున సదరు విషయమును ప్రభుత్వమువారికి నివేదించినందున ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No. 232, MA & UD (UBS) Dept., dt.11-02-2009 ద్వారా గృహ నిర్మాణము మరియు మౌళిక సదుపాయముల కల్పన వ్యయాన్ని పెంచుచు, ఈ క్రింది పట్టిక యందు చూచించబడిన ఆర్ధిక సర్దుబాటు క్రమము సమకూర్చి యున్నారు.

| Funding particulars | Unit cost Rs. | Revised unit cost as per G.O.232 | | |
|---|---|---|---|---|
| | For 15000 houses as per sanctioned DPR | For 8216 houses | For 1152 houses | For 5632 houses |
| GoI | 66,000 | 66,000 | 66,000 | 66,000 |
| GoAP | 26,400 | 64,650 | 39,334 | 56,400 |
| ULB | -- | 38,250 | 12,934 | 30,000 |
| Beneficiary | 39,600 | 39,600 | 39,600 | 39,600 |
| **Total** | **1,32,000** | **2,08,500** | **1,57,868** | **1,92,000** |

| Particulars | No. of DUs | Componet | Total Project cost in Cr. | Financial pattern Rs. in Cr. | | | | | Increased Amount |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | GoI share | AP. State Share | ULB Share | Benif Share | Total | |
| Enhanced Proejct Cost G.O.No 232 | 15000 | Houses | 297.62 | 99.00 | 89.41 | 49.81 | 59.40 | 297.62 | 99.62 |
| | | Infra | 75.93 | 30.37 | 18.99 | 26.57 | 0.00 | 75.93 | 15.19 |
| | | Total | **373.55** | **129.37** | **108.40** | **76.38** | **59.40** | **373.55** | **114.81** |

పైన నిర్ధారించబడిన ఆర్ధిక పెరుగుదలయందు లబ్దిదారుని వాటాను పెంచి యుండలేదు మరియు పెరిగిన మొత్తమునందు ఇంటి నిమిత్తము 50:50, మౌళి సదుపాయముల నెమిత్తము 45:55 చొప్పున ప్రభుత్వము మరియు నగరపాలక సంస్థ భరించునట్లుగా ప్రభుత్వము ఉత్తర్వులు ఇచ్చుట జరిగినది. కానీ పెరిగిన ప్రాజెక్టు అంచనాలయందు లబ్దిదారునకు తదనుగుణముగా లబ్దిదారుని వాటా పెంచియుండనందున నగరపాలక సంస్థకు ఆర్ధిక భారము పెరిగినది. సదరు విషయమును ప్రభుత్వమునకు నివేదించగా ప్రభుత్వము ఉత్తర్వుల నెం. G.O.Rt.No. 58 Housing (U&IAY.A1) Department, Dt.15-03-13 ద్వారా అర్బన్ ఇందిరమ్మ నిధుల నుండి తిరిగి చెల్లించు పద్దతిలో రుణముగా రూ. 57.47 కోట్లను 10.15% వడ్డీ చొప్పున 10 సంవత్సరములలోపు వడ్డీతో వాయిదా పద్దతిలో చెల్లించులాగున మంజూరు చేయడమైనది. ఇదే విషయమును కౌన్సిలువారికి నివేదించినమీదట కౌన్సిలు తీర్మానము నెం.5/173, తేది 25.04.2013 ద్వారా సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుట జరిగినథి.

ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు, హైదరాబాదు వారు మెమో.నెం. 11838/UBS/2009, MA & UD, Dt.29-10-2009 ద్వారా ప్రభుత్వం వారి ఉత్తర్వులు నెం G.O.Ms.No.35 T.R.& B.Dept., Dt.30-01-09ని ప్రైస్ అడ్జస్టుమెంటు విజయవాడ నగరపాలక సంస్థలో కూడా అమలుచేయుటకు అనుమతి ఇస్తూ అందుకు పెరిగిన వ్యయమును ప్రాజెక్టు పూర్తిఅగు సమయంలో ప్రభుత్వంవారికి నివేదించమని కోరియున్నారు.

<u>గృహ నిర్మాణములు చేపట్టబడిన ప్రాంతములు - వాటి ప్రగతి:</u>

| **PHASE-I for 15000 houses** | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| Sl No. | Name of the Revenue Village | Sanctioned | Grounded | Completed | Progress | Beneficiary allocation | | |
| | | | | | | Approved | Allotted | Occupied |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | Machavaram | 1056 | 1056 | 1056 | 0 | 1056 | 994 | 900 |
| 2 | " | 384 | 384 | 384 | -- | 384 | 384 | 383 |
| 3 | " | 672 | 672 | 672 | -- | 672 | 672 | 667 |
| 4 | " | 672 | 672 | 672 | -- | 672 | 672 | 671 |
| 5 | " | 448 | 448 | 448 | -- | 448 | 448 | 434 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | Payakapuram | 352 | 352 | 352 | -- | 352 | 352 | 351 |
| 7 | K.V.Kandrika | 160 | 160 | 160 | -- | 160 | 160 | 160 |
| 8 | New R.R.Pet | 608 | 608 | 608 | -- | 604 | 604 | 595 |
| 9 | " | 576 | 576 | 576 | -- | 567 | 567 | 566 |
| 10 | " | 544 | 544 | 544 | -- | 32 | 32 | 31 |
| 11 | " | 192 | 192 | -- | 192 | 0 | 0 | 0 |
| 12 | Gunadala | 320 | 320 | 320 | 0 | 320 | 288 | 156 |
| 13 | Jakkampudi & Gollapudi | 9016 | 7776 | 7008 | 768 | 3454 | 2725 | 2386 |
| | **Total** | **15000** | **13760** | **12800** | **960** | **8721** | **7898** | **7300** |

G.O.No.232 ప్రకారము పెంచిన నిర్మాణ వ్యయం కంటే, నిర్మాణము పూర్తిఅగు సమయానికి యూనిట్ నిర్మాణ వ్యయం పెరుగుట వలన ప్రాజెక్టు కాస్టును కూడా సవరించవలసిన ఆవశ్యకత ఏర్పడినది. దీన్పై JNNURM ప్రాజెక్టుకు నోడల్ ఏజన్సీ అయిన APUFIDC, Hyderabad వారిని సంప్రదించగా 15000 గృహముల ప్రాజెక్టులో నిర్మాణము చేపట్టిన 13,760 ఇళ్లకు మాత్రమే రివైజుడు DPR తయారుచేసి సమర్పించవలసినదిగా తెలియచేసి యున్నారు. నిర్మాణ వ్యయం పెరిగినందున అంచనాలను సవరించబడిన సమగ్ర నివేధిక రూ.372.92 కోట్లకు (13,760 చేపట్టిన గృహములకు మాత్రమే) తయారుచేసి ది.07-01-2014 న ప్రభుత్వం వారికి సమర్పించడమైనది.

ఈ సవరించిన అంచనాల మొత్తంలో భారత ప్రభుత్వము వారినుండి ఒక్కొక్క యూనిట్‌కి సంభందించి మొదట మంజూరు చేయబడిన భారత ప్రభుత్వమువారి వాటాకి మించి అధనంగా ఎటువంటి ఆర్ధిక సహాయం లభించదు.

<u>సవరించబడిన అంచనాల ప్రకారం ఆర్ధిక వ్యయం సర్దుబాటు క్రమము (FUNDING PATTERN)</u>

**Table-1:**

| **For 13760 Houses - Completed 12800 (H), Progress-960 (H)** | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **Sl No** | **Particulars** | **No. of DUs** | **Component** | **Total Project cost in Cr.** | **Financial pattern Rs. in Cr.** | | | | |
| | | | | | **GoI share** | **AP State Share** | **ULB Share** | **Benif. Share** | **Total** |
| 1 | Enhanced Project Cost G.O.No 232 | 13760 | Houses | 271.77 | 90.82 | 82.61 | 43.85 | 54.49 | 271.77 |
| | | | Infra | 69.65 | 27.86 | 17.42 | 24.37 | 0.00 | 69.65 |
| | | | **Total** | **341.42** | **118.68** | **100.03** | **68.22** | **54.49** | **341.42** |

**Table-2:**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Proposed funding pattern as per the Revised DPR | 13760 | Houses | 304.10 | 90.82 | 97.57 | 48.12 | 67.59 | 304.10 |
| | | | Infra | 68.80 | 27.86 | 17.69 | 23.25 | 0.00 | 68.80 |
| | | | **Total** | **372.90** | **118.68** | **115.26** | **71.37** | **67.59** | **372.90** |

The table –2 shows the funding pattern sharing of beneficiary contribution which includes the enhanced sharing of the beneficiary contribution at Rs. 26,000/- (66,000-40,000=26,000) for the remaining 5039 to be allotted DUs.

ప్రభుత్వము యూనిట్ ధర పెంచిన క్రమంలో తదుగుణంగా లబ్దిదారుని వాటాను 30% గా పెంచి యుండలేదు. దీన్పై ది.07-01-2014 న ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు నందు జరిగిన JNNURM సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించిన సందర్భంలో పెరిగిన నిర్మాణ వ్యయం ననుసరించి యూనిట్ కాస్ట్పై 30% లబ్దిదారుని వాటా నిర్ణయించుకొనుటకు నగరపాలక సంస్థ తగు నిర్ణయము తీసుకొనుటకు అవకాశము కల్గియున్నదని తెలియచేయుట జరిగినది.

కావున మొత్తం 15,000 ఇళ్లకుగాను ఇప్పటి వరకు చేపట్టిన 13,760 గృహములలో 12,800 ఇళ్లు పూర్తి కాబడినవి, 960 గృహములు వివిధ దశలలో నిర్మాణం జరుగుచున్నవి. పూర్తికాబడిన 12,800 లలో ఇప్పటికే 8,721 గృహములను రూ.40,000/-ల చొప్పున లబ్దిదారులకు కేటాయించుట జరిగియున్నది. ఇంకను కేటాయించవలసిన గృహములు 5,039.

ప్రభుత్వము వారికి సమర్పించబడిన రివైజ్డు DPR ప్రకారము హౌస్ యూనిట్ ఒక్కింటికి రూ.2.21 లక్షలు సరాసరి (AV) వ్యయం అగుచున్నది.

| సంవత్సరము | యూనిట్ ఒక్కింటికి అగు వ్యయం రూ. | లబ్దిదారుని వాటా శాతం | లబ్దిదారునివాటా రూ. |
|---|---|---|---|
| 2006-2007 | 1.32 లక్షలు | 30% | 40,000/- |
| 2013-2014 | 2.21 లక్షలు(AV) | 30% | 66,000/- |
| పెరిగిన తేడా మొత్తం | 0.89 లక్షలు(AV) | | 26,000/- |

గతంలో ఇవ్వబడిన G.O.Ms.No.232, MA & UD (UBS) Dept., Dt.11-02-2009, యందు అమోదము పొందిన Revised Enhanced Project Cost నందు పెరిగిన వ్యయమును ULB భరించునట్లుగా ఇవ్వబడినది, దీని యందు Beneficiary Contribution పెంచియుండ లేదు. ప్రస్తుత నగర పాలక సంస్థఅర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని ఇంకను కేటాయించవలసిన 5039 గృహములకు రూ.66,000/- చొప్పున ఆనగ పెరిగిన రూ.26,000/- (66,000-40,000) అదనపు Beneficiary భారము ద్వార వచ్చు రూ.13.10 కోట్లను ULB share కు సర్దుబాటు చేసుకొని, ULB పై పెరిగిన భారమును తగ్గించవలసిన ఆవశ్యకత వున్నది. మరియు Infrastructure యందు గల భారము లో 30% ULB మాత్రమే భరించుచున్నది.

పై పొందుపరచబడిన విషయములను పరిగణనలోనికి తీసుకుని ఈ హౌసింగు ప్రాజెక్టునందు నగరపాలక సంస్థ (12704)మరియు APSHCL (1056) చేపట్టిన మొత్తము 13,760 గృహాలలో ఇంకను కేటాయించవలసిన 5,039 గృహముల లబ్దిదారుల నుండి పెరిగిన నిర్మాణపు వ్యయము దృష్ట్యా లబ్దిదారుని వాటాగా ఉన్న 30% ప్రకారం రూ. 66,000/-గా వచ్చియున్నందున, అదియును గాక తదుపరి మంజూరు కాబడి ప్రస్తుతము నిర్మాణము జరుగుచున్న ఫేజు-III మరియు ఫేజు-IVల లోని గృహములకు ప్రభుత్వంవారు నిర్ణయించిన లబ్దిదారుని వాటా రూ. 66,000/- లుగా నిర్ధారించబడియున్నందున్న ఫేజు-I ప్రాజెక్ట్ యొక్క గృహముల తాలూకు ఇంకను కేటాయించవలసిన 5039 లబ్దిదారుల నుండి లబ్దిదారుని వాటా నిర్ణయించబడిన 39,600 నుండి రూ. 66,000/-గా సవరించబడిన అంచనాలననుసరించి వసూలు చేసుకొనుటకు మరియు ఫేజు-II ప్రాజెక్ట్ నందు మంజూరుకాబడిన 6752 గృహముల తాలూకు 832 ఇళ్ళు మాత్రమే చేపట్టబడి పూర్తికావించబడి లబ్దిదారులకు కేటాయించవలసియున్నది. స్థల లభ్యత లేనందున మిగిలిన 5920 ఇళ్ళ నిర్మాణం చేపట్టబడలేదు. ఇందులో లబ్దిదారుని వాటాగా రూ.42,000/- గా నిర్ణయించబడినది. ఇక ఇందులో కేటాయించ వలసిన గృహములకు కూడా లబ్దిదారుని వాటాని రూ.66,000/-గా నిర్ధారించినచో (యూనిట్ కాస్ట్ సరాసరి రూ. 2.25 లక్షలు), ఇప్పటి నుండి కేటాయింపు చేయు గృహములకు సమానముగా ఉండును. కావున ఫేజు-II ప్రాజెక్ట్ యందు కూడా 832 లబ్దిదారుల వాటాని రూ.42,000/- నుండి రూ. 66,000/- వరకు పెంచుటకు ప్రతిపాదించడమైనది.

<u>విశదీకరణ పట్టిక:</u>

| ప్రాజెక్ట్ | కేటయించ వలసిన ఇళ్ళు | పెంచబడిన వ్యత్యాసము రూ. | ULB వాటాకు అదనముగా చేకూరు లబ్ది |
|---|---|---|---|
| ఫేజ్-I | 5039 | 66000-40000 = 26,000/- | రూ.13.100 కోట్లు |
| ఫేజ్-II | 832 | 66000-42000 = 24,000/- | రూ.1.997 కోట్లు |
| | | **మొత్తము** | **రూ.15.097 కోట్లు** |

పైన పేర్కొనిన విధముగా లబ్దిదారుని నుండి ఆ మొత్తమును వసూలు చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E12-10196/2006)

2/238- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా హెచ్చు ఆదాయం పొందుటకు గాను ప్రయివేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరం నుండి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది. ఆ ప్రకారం ది.1-12-2002 నుండి 30-11-2007 వరకు 5 సంవత్సరములపాటు M/s. సుప్రా యాడ్స్ వారికి మొదటి సంవత్సరం రూ.1.62 కోట్లకు ప్రతి సంవత్సరం 10 శాతం పెంపుదలపై కేటాయించబడినది. తిరిగి ది.1.12.07 నుండి ది.30-11-2010 వరకు అనగా 3 సంవత్సరములకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును టెండర్-కం-బహిరంగ వేలం ద్వారా M/s. సుప్రా యాడ్స్ వారికి మొదటి సంవత్సరం రూ.3.69 కోట్లకు ప్రతి సంవత్సరం 15 శాతం పెంపుదలపై కేటాయించబడినది.

తిరిగి ది.1-12-2010 నుండి 30-11-2013 వరకు 3 సంవత్సరములకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కు టెండర్-కం-బహిరంగ వేలం ద్వారా హెచ్చు మొత్తం ఆఫర్ చేసిన M/s. ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారికి రూ.5.54 కోట్లకు ప్రతి సంవత్సరం 15% పెంపుదలపై ఈ క్రింది విధంగా కేటాయించడమైనది.

| | | |
|---|---|---|
| 1-12-2010 నుండి 30-11-2011 | - | రూ.5,54,00,000-00 |
| 1-12-2011 నుండి 30-11-2012 | - | రూ.6,37,10,000-00 |
| 1-12-2012 నుండి 30-11-2013 | - | రూ.7,32,66,500-00 |

M/s. ప్రకాష్ ఆర్ట్స్, విజయవాడ వారికి కేటాయించిన కాంట్రాక్ట్ గడువు ది.30-11-2013తో ముగిసియున్నది. M/s. ప్రకాష్ ఆర్ట్స్ వారు ది.30-11-2013 వరకు కాంట్రాక్ట్ ప్రకారం చెల్లించవలసిన ప్రకటనల పన్ను విజయవాడ నగరపాలక సంస్థకు పూర్తిగా చెల్లించియున్నారు.

ప్రకటనల పన్ను వసూలు చేయు కాంట్రాక్ట్‌కు టెండర్స్ పిలుచుటకు ప్రతిపాదన రూపొందించబడుచుండగా ఇటీవల ప్రభుత్వం వారు ప్రకటనల పాలసీ మరియు ప్రకటనలపై ఆదాయం పెంచు విషయమై ప్రిన్సిపల్ సెక్రటరీ M.A. & U.D. Department చైర్మన్ గా కమిటీని ఏర్పాటు చేయుచూ G.O.Rt.No.1 ది.2.1.2014న ఉత్తర్వులు జారీచేసివున్నారు. సదరు కమిటీ నివేధిక రావలసియున్నది.

ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్ట్ గడువు ది.30-11-2013తో ముగిసినందున, ప్రభుత్వం వారు ప్రకటనల పాలసీపై నిర్ణయం తీసుకొనవలసియున్నందున, ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్ట్ మరొక 3 నెలలు పొడిగించు విషయమై M/s. ప్రకాష్ ఆర్ట్స్ వారితో సంప్రదింపులు జరుపగా M/s. ప్రకాష్ ఆర్ట్స్ వారు ది.31-3-2014 వరకు 20% పెంపుదలపై గడువు పొడిగించవలసినదిగా, ప్రకటనల పన్ను ప్రతి నెల ముందుగా చెల్లించగలమని ధరఖాస్తు సమర్పించియున్నారు.

ఇందుపై M/s. ప్రకాష్ ఆర్ట్స్ వారు చివరి సంవత్సరం చెల్లించిన ప్రకటనల పన్ను రూ.7,32,66,500/-పై 20 శాతం పెంపుదలపై ఈ క్రింద తెలిపిన విధంగా ది.1.12.2013 నుండి 31.3.2014 వరకు అనగా 4 నెలలకు ప్రకటనల పన్ను వసూలు చేయుటకు వుంచడమైనది.

| | | |
|---|---|---|
| 1. ది.1-12-2012 నుండి 30-11-2013 కాంట్రాక్ట్ నగదు | - | రూ.7,32,66,500-00 |
| 2. 20 శాతం పెంపుదల | - | రూ.1,46,53,300-00 |
| మొత్తం | - | రూ.8,79,19,800-00 |
| 3. నెలకు 8,79,198-00 / 12 | - | రూ. 73,26,650-00 |

కావున ది.1-12-2013 నుండి 31-3-2014 వరకు 4 నెలలకు నెలకు రూ.73,26,650/-లు ప్రకటనల పన్ను చెల్లించు పద్ధతిపై M/s.ప్రకాష్ ఆర్ట్సు వారి కాంట్రాక్ట్ గడువు పొడిగించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.G1-163030/2013)

3/239- శ్రీ మల్లాది విష్ణు గారు MLA విజయవాడ సెంట్రల్ వారు ది.8.9.09గల లేఖలో అజిత్‌సింగ్ నగర్ లోని అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారి ధరఖాతును జతపరచుచూ రంజాన్ మరియు బక్రీద్ పండుగల సందర్భములో అజిత్‌సింగ్ నగర్‌లోని మున్సిపల్ షాదీఖానా గ్రౌండ్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై అజిత్‌సింగ్ నగర్‌లోని అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారు రంజాన్ మరియు బక్రీద్ పండుగల సందర్భములో అజిత్‌సింగ్ నగర్‌లో వున్న మున్సిపల్ షాదీఖానా గ్రౌండ్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచగా కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.331 ది.4.8.2010లో అజిత్‌సింగ్ నగర్‌లో వున్న మున్సిపల్ షాదీఖానా గ్రౌండ్‌లో షాదీఖానా నిర్మాణమునకు సంబందించినటువంటి ప్రాంతమును మినహాయించి ఖాళీగా వున్న స్థలములో అజిత్‌సింగ్ నగర్‌లోని 1600 గజముల స్థలమును అవాం ఈద్గా సంక్షేమ సంఘము వారికి ఈద్గా నిర్మించుటకు పడమర వైపు స్థలములో కేటాయించవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, అజిత్‌సింగ్ నగర్‌లోని ఎల్.పి.నెం.47/74లోని రిజర్వుడు కాళీ స్థలములో విజయవాడ నగరపాలక సంస్థ వారిచే షాదీఖానా నిర్మించబడినది. మొత్తం స్థలము ఎ.1.50 సెంట్లలో షాదీఖానాను ఎ.0.87 సెంట్లలో నిర్మించబడినది మరియు మిగిలిన ఎ.0.63 సెట్ల స్థలము షాదీఖానాకు ఉత్తర, తూర్పు వైపున వున్న దానికి ఫెన్సింగ్ వేయబడినది, పండుగల సందర్భములో నమాజ్ కొరకు ఉపయోగించుకొనుచున్నారు.

ప్రభుత్వం వారు జి.ఓ.నెం.72 ది.20.2.2002లో గౌ|| హైకోర్టు వారు W.P.No.26276/96లో గౌ|| సుప్రీం కోర్టు జడ్జిమెంట్ నెం.SC-1902 మరియు SC-577 ప్రకారం పార్క్‌లు, ఆటస్థలములకు రిజర్వు చేయబడిన స్థలములు ఇతర ఉపయోగములకు వినియోగించవలదని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. గౌ|| హైకోర్టు వారు W.P.No.15188/2006 ఇంటీరియం ఉత్తర్వులలో కోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల్ ప్రకారం పబ్లిక్ పార్క్సు, రిక్రియేషన్ కొరకు నిర్దేశించిన స్థలాలకు ఇతర ఉపయోగములకు వినియోగించవలదని ఆదేశించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ తీర్మానం నెం.331 ది.4.8.2010 ప్రకారం అజిత్‌సింగ్ నగర్‌లోని 1600 గజముల స్థలమును అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారికి ఈద్గా నిర్మించుటకు కేటాయించుటపై ది.1.2.2013గల లేఖ ద్వారా ప్రభుత్వం వారికి వ్రాయగా ప్రభుత్వం వారు మెమో నెం,3679/జె1/2013 ది.11.6.13గల మెమోలో కౌన్సిల్ తీర్మానం ప్రకారం ప్రతిపాదన G.O.Ms.No.72M.A. di.20.2.2002కి విరుద్ధంగా వున్నందున కౌన్సిల్ తీర్మానం నెం.331 ది.4.8.2010ని రద్దు పరచుటకు ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

కావున ప్రభుత్వం వారు తమ మెమో నెం.3679/J1/2013 ది.11.6.2013లో ఆదేశించిన విధంగా కౌన్సిల్ తీర్మానం నెం.331 ది.4.8.2010ని రద్దు పరచుటకు గాను ప్రభుత్వం వారికి ప్రతిపాదన పంపుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచగా కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.13/227 ది.20-12-2013గల తీర్మానంలో ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, అజిత్‌సింగ్ నగర్‌లోని ఎల్.పి.నెం.47/74లోని రిజర్వుడు ఖాళీ స్థలములో 1600 చ.గ.ల స్థలమును అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారికి ఈద్గా నిర్మించుటకు కౌన్సిల్ తీర్మానం నెం.331 ది.4.8.2010 ప్రకారం కేటాయించుటపై ఉత్తర్వులు కొరకు ప్రభుత్వం వారికి వ్రాయగా ప్రభుత్వం వారు తమ మెమో నెం.3679/జె1/2013 ది.11.6.2013గల మెమోలో కౌన్సిల్ తీర్మానం G.O.Ms.No.72 M.A. ది.20.2.2002కి విరుద్ధంగా వున్నందున కౌన్సిల్ తీర్మానం నెం.331 ది.4.8.2010ని రద్దు పరచుటకు ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నందున, కౌన్సిల్ తీర్మానం నెం.331 ది.4.8.2010ని రద్దు పరచుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-141836/10)

4/240- శ్రీ పసుమర్తి రవి గారు ది.29-05-2013గల అర్జీ నందు, ఇంటి నెంబరు: 60-1-7 మరియు 60-1-7/1, ఎ.యస్.రామారావు రోడ్డు, నవోదయ కాలనీ యందు గల 727.87 చ.మీ.విస్తీర్ణము గల స్థలము యొక్క వినియోగ మార్పును (Change of Land use) రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ యూజ్ గా మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై సమర్పించినది ఏమనగా change of land use ప్రపోజల్స్‌ను ఉడా వారికి ప్రభుత్వ ఆమోదము కొరకు పంపుట జరుగుచున్నదనియూ, సదరు change of land use ప్రపోజల్స్ స్క్రూటినైజ్ చేయు నిమిత్తము నామమాత్రముగా ప్రతి చదరపు మీటరునకు రూ.2/- లు వసూలు చేయుట జరుగుచున్నది. 2011 సంవత్సరము నందు బిల్డింగు లైసెన్స్ ఫీజులు మరియు ఇతర చార్జీలు కౌన్సిలు వారి ఆమోదముతో తీర్మానము నెంబరు 66, తేది: 04-06-2011 మరియు నెంబరు 72, తేది:14-06-2011 నందు పెంపుదల చేయుట జరిగినది. Change of land use కొరకు చాలా కొద్ది ప్రపోజల్స్ మాత్రమే వచ్చుట జరుగుననియూ అందువలన సదరు స్క్రూటినీ చార్జీలు కౌన్సిలు వారి ముందు ఉంచబడలేదనియూ, change of land use రెసిడెన్షియల్ నుండి కమర్షియల్‌గా మార్పు చేయుట వలన స్థానిక సంస్థలపై ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పనులు భారము పడుననియూ, కావున సదరు చార్జీలను రూ.2/-ల నుండి చ.మీ.ఒక్కింటికి రూ.50/-లకు పెంపుదల చేయుటకు కౌన్సిలు వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(జి2-128597/2013)

5/241- హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టం 1955లోని సెక్షన్ 618 మరియు G.O.Ms.No.678 ది.7.9.07 మరియు G.O.Ms.No.168 ది.7.4.12ల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థలో లైసెన్స్‌డ్ సర్వేయర్, లైసెన్స్‌డ్ ఇంజనీర్ మరియు లైసెన్స్‌డ్ స్ట్రక్చరల్ ఇంజనీర్స్‌గా పేర్లు నమోదు చేయబడుచున్నవి. సదరు పేర్లు నమోదు చేయుటకు ఈ క్రింద తెలిపిన విధంగా ప్రతి 3 సంవత్సరములకు 2011 నుండి ఫీజులు వసూలు చేయబడుచున్నవి.

1. లైసెన్స్‌డ్ ఇంజనీర్స్, స్ట్రక్చరల్ ఇంజనీర్స్ -- రూ.7,500/-
2. లైసెన్స్‌డ్ సర్వేయర్స్ -- రూ.3,500/-

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తం 46 లైసెన్స్‌డ్ సర్వేయర్స్‌గా, 89 లైసెన్స్‌డ్ ఇంజనీర్స్‌గా, 39 లైసెన్స్‌డ్ స్ట్రక్చరల్ ఇంజనీర్స్‌గా పేర్లు నమోదు చేసుకుని వున్నారు. ఇటీవల DT&CP వారు సర్వేయర్స్, ఇంజనీర్స్‌కి లైసెన్స్‌లు జారీచేయుటకు ఫీజులు (GHMC, GVMC మరియు VMC లకు తప్ప) రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్‌లలో ఈ క్రింది విధంగా నిర్ణయించినారు.

<u>లైసెన్స్‌డ్ సర్వేయర్స్ మరియు ఇంజనీర్స్</u>

| | | |
|---|---|---|
| సెక్యూరిటీ డిపాజిట్ | -- | రూ.10,000/- |
| లైసెన్స్‌ఫీజు | - | రూ.10,000/- |
| కాల పరిమితి | -- | 5 సంవత్సరములు |

పైన తెలిపిన విధంగా DT & CP వారు సర్వేయర్స్, ఇంజనీర్స్‌కి లైసెన్స్‌లు జారీ చేయుటకు లైసెన్స్ ఫీజుతో పాటుగా సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రూ.10,000/- వసూలు చేయుచున్నారు. అయితే విజయవాడ నగరపాలక సంస్థలో ఇంజనీర్స్‌కి, స్ట్రక్చరల్ ఇంజనీర్స్‌కి లైసెన్స్ జారీకి 3 సంవత్సరములకు రూ.7,500/-లు సర్వేయర్స్‌కి 3 సంవత్సరములకు

రూ.3,500/- వసూలు చేయబడుచున్నది. సదరు ఫీజులను ఈ క్రింద తెలిపిన విధంగా పెంచుటకు వుంచడమైనది.

1. లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ / స్ట్రక్చరల్ ఇంజనీర్స్ / సర్వేయర్స్‌గా పేర్లు నమోదుకు కొత్తగా ధరఖాస్తు చేసుకునే వారి నుండి మరియు ఇప్పటికే లైసెన్స్ వున్న ఇంజనీర్స్ మరియు సర్వేయర్స్‌గా పేర్లు నమోదు చేసుకున్న వారి నుండి రూ.10,000/-లు సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేయుటకు.
2. లైసెన్స్‌డ్ ఇంజనీర్స్, స్ట్రక్చరల్ ఇంజనీర్స్ లైసెన్స్‌లను ప్రతి మూడు సంవత్సరములకు సంవత్సరమునకు రూ.2,500/- చొప్పున రెన్యువల్ చేయుటకు రూ.7,500/-లు రెన్యువల్ ఫీజుగా వసూలు చేయుటకు
3. లైసెన్స్‌డ్ సర్వేయర్స్ లైసెన్స్‌లు ప్రతి 3 సంవత్సరములకు రెన్యువల్ చేయుటకు సంవత్సరమునకు రూ.2,000/- చొప్పున రూ.6,000/- రెన్యువల్ ఫీజుగా వసూలు చేయుటకు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో లైసెన్స్‌డ్ ఇంజనీర్స్, స్ట్రక్చరల్ ఇంజనీర్స్, సర్వేయర్స్‌గా కొత్తగా పేర్లు నమోదు చేసుకునే వారి నుండి రూ.10,000/- (రూపాయలు పదివేలు) సెక్యూరిటీ డిపాజిట్‌గా మరియు ఇప్పటికే ఇంజనీర్స్‌గా సర్వేయర్స్‌గా పేర్లు నమోదు చేసుకున్న వారి నుండి సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.10,000/-లు రెన్యువల్ ఫీజు క్రింద ఇంజనీర్స్ నుండి రూ.7,500/-లు సర్వేయర్స్ నుండి రూ.6,000/- ప్రతి 3 సంవత్సరములకు వసూలు చేసి లైసెన్స్‌లు రెన్యువల్ చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-18120/2008)

6/242- విజయవాడ నగరం, వాంబే కాలనీ దక్షిణ వైపున 60 అడుగుల రోడ్డు ప్రక్కన E, F మరియు G బ్లాకులు మరియు వాంబే కాలనీ ఉత్తరం వైపున 50 అడుగుల రోడ్డు ప్రక్కన F మరియు G బ్లాకుల వద్ద వున్న మున్సిపల్ ఖాళీ స్థలాలను కమీషనర్ గారు సిటీప్లానర్ గారు అసిస్టెంట్ సిటీప్లానర్ లతో తనిఖీ చేసి సదరు ఖాళీ స్థలాలలోని ఆక్రమణలు తొలగించి ఆక్షన్ ద్వారా అమ్ముటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు. పట్టణ ప్రణాళికా సిబ్బంది సదరు ఆక్రమణలను తొలగించియున్నారు. వాంబే కాలనీలోని సదరు ఖాళీ స్థలాలను (ప్లాటులు కాకుండా మిగిలిన స్థలాలు మరియు రిజర్వుడు ఖాళీ స్థలాలు కాకుండా) కొలిచి మొత్తం 72 ఖాళీ స్థలాల లిస్టు మరియు 13 స్థలాల లిస్టు ప్రకారం (లిస్టు జతపరచడమైనది) స్కెచ్‌లు రూపొందించడమైనది.

సదరు ఖాళీ స్థలాల లిస్టు 2లోని ఆస్తి వ.నెం.15లోని స్థలము గతంలో బాబు జగజ్జీవన్ రామ్ స్కూలు వారికి జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన రేటు ప్రకారం అమ్ముటకు ప్రతిపాదన ప్రభుత్వం వారికి పంపగా ప్రభుత్వంవారు తమ మెమో నెం.12446/J1/2010-4 ది.30.4.11న సదరు స్థలము బాబు జగజ్జీవన్ రామ్ స్కూలు వారికి అమ్ముటకు ప్రతిపాదన తిరస్కరించుచూ సదరు స్థలము ఓపెన్ ఆక్షన్ ద్వారా రూల్స్ ప్రకారం అమ్ముటకు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు.

మరియు ప్రభుత్వం వారు గతంలో జి.ఓ.ఎం.ఎస్.నెం.419 ది.13.8.96 ప్రకారం మున్సిపల్ కార్పోరేషన్స్‌లలో ఆదాయం పొందుటకు ఎటువంటి ఉపయోగంలేని మున్సిపల్ ఖాళీ స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మకం చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు నిధులను మంచినీరు సప్లై, పార్క్యు, ప్లే గ్రౌండ్స్ అభివృద్ధికి ఉపయోగించవలసినదిగా సూచించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, వాంబే కాలనీలోని 60 అడుగుల మరియు 50 అడుగుల రోడ్ల ప్రక్కన మరియు రైల్వే ట్రాక్ ప్రక్కన వున్న E, F & G హౌసింగ్ బ్లాకుల వద్ద వున్న మొదటి లిస్టులోని 72 ఖాళీ స్థలాలు నగరపాలక సంస్థ వారికి ఎటువంతి ఉపయోగము లేవు, అనగా సదరు స్థలాలు 50 చ.గలు కన్నా తక్కువగా వుండి క్రమమైన కొలతలతో లేవు. కొంతమంది ప్రక్కన వున్న స్థలయజమానులు సదరు చిన్న బిట్స్‌ను నామినల్ రేటుకు విక్రయించవలసినదిగా ధరఖాస్తు చేసుకుని వున్నారు.

మరియు సదరు వాంబే కాలనీలోని ఆస్తుల వ.నెం.11 నుండి 23వరకు గల రెండవ లిస్టులోని (లిస్టు జతపరచడమైనది) మొత్తం 13 స్థలాలు ఎక్కువ విస్తీర్ణం అనగా 100 చ.గల నుండి 3000 చ.గల వరకు వున్నందున కార్పోరేషన్ వారి భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఉపయోగించుకొనవచ్చునని, సదరు స్థలాలలోని 1000 చ.గల స్థలాలను ప్రజా ఉపయోగం నిమిత్తం వుంచి, మిగిలిన స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు ప్రతిపాదించడమైనది.

కావున వాంబే కాలనీలోని E,F,G హౌసింగ్ బ్లాకులు వద్ద 60 అడుగుల రోడ్డు 50 అడుగుల రోడ్డు ప్రక్కన వున్న నగరపాలక సంస్థకు చెందిన పైన తెలిపిన రెండు లిస్టులలోని 1000 చ.గల పైన వున్న వాటిని మినహాయించి మిగిలిన ఖాళీ స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచగా అప్పటి జిల్లా కలెక్టర్ మరియు ప్రత్యేకధికారి గారు నిర్వహించిన కౌన్సిల్ సమావేశమునందు తీర్మానం నెం.7/206 ది.5.9.13న స్పెషల్ ఆఫీసర్ గారు వ్యక్తిగత తనిఖీ చేసిన తదుపరి తగు నిర్ణయము తీసుకొనుటకు గాను తీర్మానించియున్నారు. సదరు తనిఖీ జరిగియుండలేదు.

కావున వాంబే కాలనీలోని E, F మరియు G హిసింగ్ బ్లాకులు వద్ద 60 అడుగుల రోడ్డు 50 అడుగుల రోడ్డు ప్రక్కన వున్న నగరపాలక సంస్థకు చెందిన పైన తెలిపిన రెండు లిస్టులులోని 200 చ.గ.ల పైన వున్న వాటిని మినహాయించి మిగిలిన ఖాళీ స్థలాలను టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.G1-137800/2013)

7/243- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం.298, ఫైనాన్సు (ఎ. & యల్) డిపార్టుమెంటు, తేది.29-10-2013 నందు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 60 రోజులు లేదా అంతకు పైబడి కాలము సమ్మె చేసిన వారికి రెండు నెలల జీతము అడ్వాన్సు, 45 రోజులు లేదా అంతకు పైబడి కాలము సమ్మె చేసిన వారికి నెలన్నర జీతము అడ్వాన్సు మరియు 30 రోజులు లేదా అంతకు పైబడి కాలము సమ్మె చేసిన వారికి ఒక నెల జీతము అడ్వాన్సుగా స్టాట్యుటరీ రికవరీలను మినహాయించి మిగిలిన మొత్తమును స్పెషల్ అడ్వాన్సుగా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

కావున సదరు జి.వో.యం.యస్. నెం.298, ఫైనాన్సు (ఎ.& యల్) డిపార్టుమెంటు, తేది.29-10-2013ను విజయవాడ నగర పాలక సంస్థలో పనిచేయుచూ సమ్మెలో పాల్గొనిన ఉద్యోగులకు కూడా వర్తింపజేయుచూ గవర్నమెంటు వారు మెమో నెం.23442/D1/2013-2, Dt.30-11-2013 నందు కౌన్సిలు వారి అనుమతి పొంది మంజూరు చేయుటకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసియున్నారు.

అందుపై, జి.వో.యం.యస్. నెం.298, ఫైనాన్సు (ఎ. & యల్) డిపార్టుమెంటు, తేది.29-10-2013 మరియు ప్రభుత్వ మెమో నెం.23442/D1/2013-2, Dt.30-11-2013 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచూ సమ్మెలో పాల్గొనిన ఉద్యోగులకు వారు సమ్మెలో పాల్గొనిన కాల వ్యవధిని బట్టి 60 రోజులు లేదా అంతకు పైబడి కాలము సమ్మె చేసిన వారికి రెండు నెలల జీతము అడ్వాన్సు, 45 రోజులు లేదా అంతకు పైబడి కాలము సమ్మె చేసిన వారికి నెలన్నర జీతము అడ్వాన్సు మరియు 30 రోజులు లేదా అంతకు పైబడి కాలము సమ్మె

చేసిన వారికి ఒక నెల జీతము అడ్వాన్సుగా స్టాట్యుటరీ రికవరీలను మినహాయించి మిగిలిన మొత్తమును స్పెషల్ అడ్వాన్సుగా మంజూరు చేయుటకుగాను కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది. (Rc.C1-127567/2011)

8/244- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం.10, ఫైనాన్సు (పి.సి-1) డిపార్టుమెంటు, తేది.06-01-2014 నందు, రివైజుడు పే స్కేల్సు, 2010లో నిర్ధేశించిన విధముగా వేతనము పొందుచున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు అన్ని స్థానిక సంస్థల నందు పనిచేయుచున్న ఉద్యోగులు మరియు ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులకు వారి బేసిక్ పే పై 27% మధ్యంతర భృతిని ది.01-01-2014 నుండి మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

కావున, సదరు జి.వో.యం.యస్. నెం.10, ఫైనాన్సు (పి.సి-1) డిపార్టుమెంటు, తేది.06-01-2014 ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C1-111204/2010)

9/245- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం.11, ఫైనాన్సు (పెన్షన్స్-1) డిపార్టుమెంటు, తేది.09-01-2014 నందు ది:01-07-2008 తదుపరి పదవీ విరమణ చేసి రివైజుడు పే స్కేల్సు, 2010 ప్రకారము పింఛను పొందుచున్న పింఛనుదారులకు, ది:01-07-2008 ముందు పదవీ విరమణ చేసి వారి పింఛనును రివైజుడు పే స్కేల్సు, 2010 ప్రకారము కన్సాలిడేట్ చేయబడిన పింఛనుదారులకు మరియు ఆంధ్రప్రదేశ్ రివైజుడు పెన్షన్ రూల్సు, 1980 నందు నిర్దేశించిన సర్వీసు పింఛనుదారులు మరియు కుటుంబ పింఛనుదారులకు వారి బేసిక్ పింఛనుపై 27% మధ్యంతర భృతిని ది.01-01-2014 నుండి మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

కావున, సదరు జి.వో.యం.యస్. నెం.11, ఫైనాన్సు (పెన్షన్స్-1) డిపార్టుమెంటు, తేది.09-01-2014 ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C11-101049/2014)

10/246- విజయవాడ నగరపాలక సంస్థ డా. కె.ఎల్. రావు హెడ్ వాటర్ వర్క్సు, రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్సు (10 యం.జి.డి. ప్లాంటు) 59 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంపు సెట్లు దగ్గర SCADA సిస్టమ్‌ను జె.యన్.యన్.యు.ఆర్.యమ్. పథకములో భాగంగా రూ.3.00 కోట్లతో ఏర్పాటుచేసి గత 3 సంవత్సరములుగా SCADA ను M/s.ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ వారిచే నిరవహించుట జరిగినది. వారి నిర్వహణ కాల పరిమితి ది.31-07-2013తో ముగిసినది.

మంచి నీటి సరఫరాలో SCADA సిస్టమ్స్ మన రాష్ట్రములోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసి విజయవంతముగా గత 3 సంవత్సరములుగా నిర్వహించుట జరిగినది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్సులోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా నగరములోని మంచినీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచినీటి వృధాను నివారించుటకు మరియు ఆన్‌లైన్‌లో క్లోరినేషన్ పరిశీలించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములలో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా బాగా ఉపయోగపడినది. కావున SCADA సిస్టమ్స్ నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

కావున కౌన్సిల్ సి.ఆర్. నెం.02/212, తేది: 17-10-2013లో రూ.1,26,00,000/-ల అంచనాను పరిపాలన మంజూరు కొరకు ప్రభుత్వము వారిని కోరుటకు ఆమోదించడమైనది. కాని ఆంధ్రప్రదేశ్ గెజిట్ పార్టు IV B ఎక్స్‌ట్రార్డినరీ ది.16-07-2013 నందు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు 1981 సెక్షన్ 5కు బదులుగా కొత్త సెక్షను ఉంచడమైనది. దాని ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్‌కు పనులు శాంక్షన్ పరిధిని రూ.50 లక్షలు పైబడి మరియు 200 లక్షలకు లోబడి ఆమోదించవచ్చును. కావున సి.ఆర్.2/212, తేది: 17-10-2013 రద్దుపరచుచూ SCADA సిస్టమ్స్‌ను 3 సంవత్సరముల కాలమునకు నిర్వహించుటకు నిర్వహణ చార్జీలు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.1,26,00,000/-లు (అక్షరాల ఒక కోటి ఇరవై ఆరు లక్షల రూపాయలు)లకు పరిపాలన మంజూరు కొరకు ది.20-12-2013న జరిగిన కౌన్సిల్ సమావేశములో ఉంచగా, దీన్నిపై చర్చించి, జనరల్ నిధుల లభ్యత తక్కువగా ఉన్నందున ఆఫీసు రిమార్కులతో తిరిగి సమర్పించవలసినదిగా తీర్మానము నెం.6/220, తేది: 20-12-2013 కౌన్సిల్ వారు కోరినారు.

సదరు జనరల్ నిధుల లభ్యతను దృష్టిలో వుంచుకొని ప్రాధాన్యత ప్రకారం అంచనా రూ.63,36,000/-లు నకు సవరించడమైనది. కావున సదరు అంచనా రూ.63,36,000/-లు (అక్షరాల అరవై మూడు లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు) కౌన్సిల్ వారి పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ ఖర్చును 2013-2014 బడ్జెట్ 57వ పేజీలో వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన రూ.4.00 కోట్లు మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు ఆమోదము కోరుటకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.
(ఆర్.సి.నెం.ఇ6-142657/2013)

11/247- గవర్నమెంటు వారి జి.ఓ.యం.యస్.నెం.482, ది.07-12-2013 నందు షేక్ రాజ మున్సిపల్ కార్పోరేషన్ మెటర్నటీ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ హైదరాబాద్ వారికి అప్పగించుటకు కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి అనుమతిస్తు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు.

ఈ విషయములో ది.02-07-2010 తేది నెం.279 గల కౌన్సిల్ తీర్మానము నందు పిడియాట్రిషియన్ మరియు ఒక ఎనస్టిషియన్ పోస్టుల మంజూరునకు మరియు డిప్యుటేషన్ పద్ధతిన నియమించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు తీర్మానించబడినదనియు, దరిమిల కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిష్ట్రేషన్ & అర్బన్ డెవలెప్‌మెంటు వారిని ప్రస్తుతము ఉన్న ప్రభుత్వ అసుపత్రి నగరానికి చాల దూరములో వున్నదనియు, షేక్ రాజా మెటర్నిటి సెంటర్ చుట్టు పక్కల నివాసిస్తున్న కుటుంబాలలో ఎక్కువ మంది దారిద్ర్రేఖకు దిగువన వున్నరనియు అచ్చట మెటర్నిటి సెంటర్ నడుపవలసిన అవశ్యకత వున్నదనియు ప్రస్తుతము నగరపాలక సంస్థ 12 ఆయుర్వేదిక్, 2 యూనాని ఆసుపత్రిలు, 22 అర్బన్ హెల్త్ సెంటర్‌లు, 4 మెటర్నిటి హోములు, సుమరు 4 కోట్ల రూపాయల వార్షిక వ్యయముతో నిర్వహించున్నదనియు, పూర్తిస్థాయి మెటర్నిటి సెంటర్‌గా షేక్ రాజా మెటర్నిటి సెంటర్ నిర్వహించ వలెనన్న సంవత్సరమునకు అదనముగా 15 లక్షలు వెచ్చించ వలసియున్నదనియు కావున పై ఇద్దరు డాక్టర్లను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి డిప్యుటేషన్ పద్ధతిన నియమించవలసినదిగా కోరగా,

అందుపై No.15447/A2/2010 Dt.18-04-2011 గల స్పెషల్ సెక్రటరి, ఎమ్.ఎ & యు.డి డిపార్ట్‌మెంట్ వారి మెమో నందు యి దిగువ సమాచారమును నగరపాలక సంస్థ నుండి కోరియున్నారు.

1 షేక్ రాజా మెటర్నిటి సెంటర్ విజయవాడ నగరపాలక సంస్థచే నెలకోల్పబడినదా ?
2 షేక్ రాజా మెటర్నిటి సెంటర్‌ను హెల్త్ డిపార్ట్‌మెంటు నకు బదిలి చేయుటకు విజయవాడ నగరపాలక సంస్థ అంగికరమును తెల్పవలసినదిగా కోరినారు.

కౌన్సిల్ వారు నెంబరు 69, తేది.04-06-2011 తేదిన విజవాడ నగరపాలక సంస్థలోని ఇతర సెంటర్‌లకు అవసరమైన సిబ్బందిని ఉంచుకొనుచు ఆంధ్రప్రదేశ్ వైద్యవిజ్ఞాన పరిషత్ వారికి ఇచ్చుటకు తీర్మానించినారు.

జి.ఓ.యం.యస్ నెం.482, తేది.07-12-2013 ప్రకారము ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ వారికి ఉన్నది ఉన్నట్లుగా (with as is where is basis - with all assests) అప్పగించుటకు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారము షేక్ రాజ మున్సిపల్ కార్పొరేషన్ మెటార్నిటి సెంటర్‌ను సుమారుగా 9000 Sq Yards స్థలములో గల గ్రౌండు ఫ్లోర్ సుమారుగా 7,200 SFT మరియు మొదటి అంతస్తు సుమారుగా 1800 SFT లో గల అసుపత్రిని క్రింద పట్టిక నందు పేర్కొనబడిన ఫర్నీచరు, పరికరములు మరియు కరెంటు పరికరములతో (వివరములు జత పరచబడినవి) అప్పగించుటకు స్పెషల్ ఆఫీసర్ గారి ఉత్తర్వులు మేరకు ఆఫీసు వారు తీసుకొనబడుచున్న చర్యలను అమోదము చేయుటకుగాను మరియు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైది.

| S.No. | Particulars | No.of items of Furniture, Equipment & Electrical Equipment etc. |
|---|---|---|
| 1 | Ward & Out Patient Wing | 24 |
| 2 | Family planning | 18 |
| 3 | Children ward | 7 |
| 4 | Malaira Department | 4 |
| 5 | Operation Theater | 111 |
| 6 | Lab Material | 2 |
| 7 | Electrical Equipment | 6 |

***(ఆర్.సి.యఫ్1-109049/2010)***

12/248- గవర్నమెంటు వారి జి.ఓ.యం.యస్. నెం.46, dt. 20-06-2013 నందు 40 మైక్రాన్స్ మందము కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను తయారు చేయుట, నిల్వ చేయుట, అమ్ముట మరియు వాడకమును నిషేధిస్తూ ఉత్తర్వులను జారీచేయుచూ, జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన ఒక కమిటీను ఏర్పాటు చేయుచూ, మరియు రూల్సుకు వ్యతిరేకముగా తయారు చేయు యూనిట్లకు రూ. 50,000/- పెనాల్టీను మొదటి తప్పుగా విధించి లైసెన్సును రద్దు చేయవలసినదిగాను, రిటైలర్సు, వెండర్సు రూల్సుకు వ్యతిరేకముగా క్యారీ బ్యాగులను వాడిన యెడల రూ.2500/-ల నుండి రూ.5000/- వరకు పెనాల్టీ విధించి ట్రేడు లైసెన్సును రద్దు చేయవలసినదిగాను మరియు చెత్త వేయు ప్రదేశములలో వ్యక్తులు సదరు క్యారీ బ్యాగులను వేసిన యెడల రూ.250/-ల నుండి రూ.500/-ల వరకు విధించవలసినదిగా ఆదేశించియున్నారు. (జి.ఓ.కాపీను జతపరచడమైనది.)

ది.21-12-2013న డిస్ట్రిక్టు కలెక్టరు వారి అధ్యక్షతన జి.ఓ.యం.యస్. నెం.46, dt.20-6-2013 ప్రకారము జరిగిన సమావేశము నందు హోల్‌సేల్ స్టాకిస్టులకు జి.ఓ. ప్రకారము ఏ విధమైన పెనాల్టీ విధించబడనందున వారికి పెనాల్టీను రూ.25000/- ల నుండి రూ.50000/- వరకు విధించుటకు సిపార్సు చేసియున్నారు. (మినిట్స్ కాపీను జతపరచడమైనది.)

కనుక విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 40 మైక్రాన్స్ మందముకన్నా తక్కువ మందముగల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను గవర్నమెంటు వారి జి.ఓ.ప్రకారము నిషేధించుటకు మరియు తయారు చేయు యూనిట్లకు, రూ.50,000/- పెనాల్టీను మొదటి తప్పుగా విధించి తదుపరి తప్పునకుగాను లైసెన్సును రద్దు చేయుటకు, రిటైలర్సు, వెండర్సు రూల్సుకు వ్యతిరేకముగా క్యారీ బ్యాగులను వాడిన యెడల రూ.2500/- ల నుండి రూ.5000/- వరకు పెనాల్టీ విధించి తదుపరి తప్పునకు గాను ట్రేడు లైసెన్సును రద్దు చేయుటకు మరియు చెత్త వేయు ప్రదేశములలో వ్యక్తులు సదరు క్యారీ బ్యాగులను వేసిన యెడల రూ.250/-ల నుండి రూ.500/-ల వరకు పెనాల్టీ విధించుటకు మరియు డిస్ట్రిక్టు లెవెల్ కమిటీ వారి సిపార్సుల మేరకు హోల్‌సేల్ స్టాకిస్టులకు రూ.25000/- ల నుండి రూ.50000/- వరకు పెనాల్టీ విధించి

తదుపరి తప్పునకు గాను ట్రేడు లైసెన్సు రద్దు చేయుటకు గాను తగు నిర్ణయము కొరకు  ఆఫీసు సూచనను కౌన్సిలు వారి ముందుంచబడినది. (Rc.F1-20840/2006)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

దీ.23-01-2014 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

**దీ.23-01-2014న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/237 నుండి 3/239 వరకు | ఆమోదించటమైనది. |
| 4/240 | ఉడాకు పంపు ప్రతిపాదనపై కార్పోరేషన్ వారు తీసుకొన్న చర్యను పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగాను మరియు స్క్రూటినీ ఫీజును రూ.2/-ల నుండి రూ.50/-లకు పెంచుతూ పంపిన ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 5/241 నుండి 7/243 వరకు | ఆమోదించడమైనది. |
| 8/244 మరియు 9/245 | రికార్డు చేయడమైనది. |
| 10/246 | ఆమోదించడమైనది. |
| 11/247 | ర్యాటిఫై చేయడమైనది. |
| 12/248 | ఆమోదించడమైనది. |

సం./- టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం. రఘునందనరావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //